విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు బ్యూరో, మండలలా , జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

RNI NO,TELTEL/2023/88524
మెదక్ టుడే
తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now! 9494117870



RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

సోమవారం, ఆగష్టు 25 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 310


# సద్దాం హుస్సేన్ పుతిన్ లానే మోదీ

## ఎన్నికల్లో గెలిచారు : సంజయ్ రౌత్

**న్యూ ఢిల్లీ :** భారత్ లాంటి గొప్ప దేశంలో నరేంద్ర మోదీ ఓట్లను చోరీ చేసి అధికారంలోకి వచ్చారని, ఇది నేడు ప్రపంచం మొత్తానికి తెలిసిపోయిందని శివసేన (యూబీటీ) నేత సంజయ్? రౌత్? ఆరోపించారు. లిబియాలో గడాఫీ, ఉగాండాలో ఇడి అమీన్, ఇరాక్‌లో సద్దాం హుస్సేన్, సిరియాలో బషర్ అల్ అసద్, రష్యాలో పుతిన్ ఎన్నికల్లో ఎలా గెలిచారో భారత్‌లో మోదీ కూడా అలానే విజయం సాధించారని ఎద్దేవా చేశారు. వాస్తవానికి పాకిస్థాన్?లో 'లష్కర్ షా' ఎన్నికల్లో గెలిచిన విధంగానే, భారత్‌లో మోదీ, అమిత్? షా గెలుపొందారని విమర్శించారు మహారాష్ట్ర ఎన్నికల్లోనూ ఓట్ల చోరీ జరిగిందని సంజయ్ రౌత్ ఆరోపించారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ, "మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే, కాంగ్రెస్?, నేషనలిస్ట్ పార్టీలు తమ ఓట్లు ఎక్కడకు పోయాయని ప్రశ్నించాయి. భారత రాజ్యాంగం రాసిన డాక్టర్ అంబేద్కర్ మనవడు ప్రకాశ్? అంబేద్కర్ కూడా దీనిపై కోర్టులకు వెళ్లారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్ ఈ సమస్యపై మాట్లాడారు. మన రాష్ట్రంలోని అన్ని ప్రతిపక్షాలు ఈ ప్రశ్నను తీవ్రంగా పరిగణిస్తున్నాయి. మహారాష్ట్ర ప్రజలు కూడా గత ఎనిమిది నెలలుగా దీని గురించి ఆలోచిస్తున్నారు. మరోవైపు దేవేంద్ర ఫడణవీస్, అయన ముఠా ప్రజలు తమకు అనుకూలంగా ఓట్లు వేశారని అబద్ధాలు చెబుతున్నారు" అని సంజయ్ రౌత్ పేర్కొన్నారు.'ఫడణవీస్? తెలివి తక్కువ మూరుడు'బాలాసాహెబ్ ఠాక్రే ఉన్న సమయంలో (40 ఏళ్ల క్రితం) పాకిస్థాన్‌కు చెందిన జావేద్ మియాందాద్?ను వెంగ్‌సర్కార్ మాతోశ్రీకి తీసుకువచ్చాడు. దీనిపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్? విమర్శలు గుప్పించారు. పాక్? క్రికెటర్?ను మాతోశ్రీకి ఎవరు ఆహ్వానించారు అని ఆయన ప్రశ్నించారు.దీనిపై సంజయ్ రౌత్ మాట్లాడుతూ,



"దేవేంద్ర ఫడణవీస్ ఒక తెలివితక్కువ మూరు?డు. బీజేపీ కూడా అలాంటిదే. కొంత మందికి మోకాళ్లలో మెదడు ఉంటుంది. కానీ ఈ మూరులకు మోకాళ్లలో కూడా మెదడు ఉండదు. శివసేన అధినేత బాలాసాహెబ్ ఠాక్రేపై నేను తీసిన సినిమా వారు చూడాలి. ఆ సమయంలో బాలాసాహెబ్ ఠాక్రే ఇంటర్వ్యూలను కూడా వారు చూడాలి. బాలాసాహెబ్? రాసిన 'ఏక్ వచన్' పుస్తకంలో తన భావాల గురించి స్పష్టంగా చెప్పారు.

## అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం

**న్యూ ఢిల్లీ :** (ఐఎస్ఎస్) నుంచి భారత్ చాలా అందంగా కనిపించిందని భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లా చెప్పారు. ప్రపంచంలోని ప్రత్యేక స్థానంలో, విశిష్ట ఆకారంలో ఉన్నందు వల్లే మన దేశం అలా కనిపించి ఉండొచ్చన్నారు. తాను భారతీయుడిని అయినందున ఈ మాట చెప్పడం లేదని, ఐఎస్ఎస్‌లోని ఏ వ్యోమగామిని అడిగినా ఈ విషయాన్నే చెబుతారని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకించి రాత్రి టైంలో హిందూ మహాసముద్ర మార్గంలో దక్షిణ దిశ నుంచి ఉత్తర దిశకు ఐఎస్ఎస్ వెళ్లేటప్పుడు, భారత్ చాలా అద్భుతంగా కనిపిస్తుందన్నారు. గగన్‌యాన్ మిషన్ కోసం ఎంపికైన నలుగురు గగన్ యాత్రీలను సత్కరించేందుకు భారత వాయుసేన ఆదివారం న్యూదిల్లీలోని సుబ్రతో పార్క్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈసందర్భంగా నలుగురు గగన్ యాత్రీలు శుభాంశు శుక్లా (గ్రూప్ కెప్టెన్), పీవీ నాయర్ (గ్రూప్ కెప్టెన్), అజిత్ క్రిష్ణన్ (గ్రూప్ కెప్టెన్), అంగద్ ప్రతాప్ (గ్రూప్ కెప్టెన్)లను రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సన్మానించారు. ఈ సందర్భంగా శుభాంశు శుక్లా మాట్లాడుతూ, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో తాను చవిచూసిన అనుభూతి గురించి వివరించారు. అక్కడి నుంచి తాను రికార్డ్ చేసిన భారతదేశం వీడియోను చూపిస్తూ, భూమి ఎగువ వాతావరణంలో ఆక్సిజన్ ఆకుపచ్చ కాంతి, నక్షత్రమయ ఆకాశం ఉన్నాయన్నారు. హైదరాబాద్, బెంగళూరు నగరాలను శుభాంశు శుక్లా ప్రస్తావిస్తూ, ఈ రెండు నగరాల్లో సూర్యోదయం కావడాన్ని ఐఎస్ఎస్‌లోని వ్యోమగాములు రోజూ స్పష్టంగా చూడగలుగుతారని చెప్పారు. ఈ గొప్ప సీన్‌ను వ్యోమగాములు ఒక రోజులో ఏకంగా 16 సార్లు చూడగలుగుతారని, అయినా ఏ ఒక్కసారి కూడా బోర్ కొట్టదన్నారు. కొన్ని నెలల క్రితమే అమెరికాకు చెందిన యాక్సియం- 4 మిషన్ ద్వారా శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాని(ఐఎస్ఎస్)కు వెళ్లొచ్చారు. అక్కడ ఎదురైన అనుభూతిని తెలిపే క్రమంలో ఆయన ఈవివరాలను వెల్లడించారు.అంతరిక్షం నుంచి ఎంతో అందంగా? భారత్- హైదరాబాద్ సూర్యోదయాన్ని 16సార్లు చూశా: శుక్లా -



## ఓట్ల చోరీ' తరువాత అధికారాన్ని చోరీ చేసే పనిలో బీజేపీ ఉంది: ఖర్గే

**న్యూ ఢిల్లీ :** ఓట్ల చోరీ తరువాత అధికారాన్ని చోరీ చేసే పనిలో బీజేపీ నిమగ్నమైందని కాంగ్రెస్ అధ్యక్షు డు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. విపక్షాల ప్రభుత్వాలను 30 రోజుల్లో కూల్చి వేసేందుకే కేంద్రం 130వ రాజ్యాంగ సవరణ బిల్లును తీసుకొచ్చిందని అన్నారు. అరెస్టులను ఆయు ధంగా ఉపయో గించి ప్రజాస్వామ్యాన్ని అస్థిరప రిచడమే లక్ష్యంగా బీజేపీ ఈ బిల్లు తీసుకు వచ్చిందని ఆయన పేర్కొన్నారు.ఏదైనా కేసులో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులు అరెస్టు అయ్యి వరుసగా 30 రోజులపాటు జైలు లో ఉంటే, వారు పదవి కోల్పోయేలా కేంద్ర ప్రభుత్వం ఇటీవల లోక్‌సభలో మూడు బిల్లులు ప్రవేశపెట్టింది. వాటిని ఉద్దేశించి ఖర్గే మాట్లా డుతూ, 'ఈ బిల్లులు పౌరులు ఎన్నుకున్న ప్రభు త్వాన్ని కూల్చివేయడానికి ఈడీ, సీబీఐ లాంటి సంస్థలకు అవకాశం కల్పిస్తాయి. ఇది ప్రజాస్వా మ్యంపై బుల్డోజర్ నడపడం లాంటిది' అని పేర్కొ న్నారు.హరియాణా, మధ్యప్రదేశ్‌లో నూతనంగా నియమితులైన డీసీసీ అధ్యక్షులకు దిల్లీలోని ఇందిరా భవన్‌లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖర్గే బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఓటు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ద్వారా ఓట్లను తొలగించే ప్రక్రియను బీజేపీ మున్ముందు కొనసాగిస్తుం దని, వాటి పట్ల జిల్లా అధ్యక్షులు అప్రమత్తంగా ఉండాలని ఖర్గే సూచించారు. రాహుల్ గాంధీ చేపడుతున్న 'ఓటు అధికార్ యాత్ర' నుంచి ప్రజలను పక్కదోవ పట్టించేందుకు ప్రధాని మోదీ చొరబాటుదారుల అంశాన్ని లేవనెత్తారని మండిపడ్డారు. అవినీతి గురించి మాట్లాడుతున్న ప్రధాని అక్రమాలు చేసిన వారందరినీ పార్టీలో చేర్చుకొని మంత్రులు చేశారని ఖర్గే ఆరోపించారు.'కాంగ్రెస్?ను బలోపేతం చేయాలి'ఈ బలోపేతం చేయాలని ఖర్గే డీసీసీ అధ్యక్షులకు సూచించారు. బూత్?, మండల్ కమిటీలను ఏర్పాటు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఓట్ల చోరీని 6నెలల తర్వాత గుర్తించాం" 'కర్ణాటకలోని మహాదే వపురలో ఓట్ల చోరీ గురించి మాకు ఆరు నెలల పరిశోధన తర్వాత తెలి సింది. దీని గురించే రాహుల్ గాంధీ వివరణాత్మకంగా ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇప్పుడు బిహార్?లో బీజేపీ, ఈసీ కలిసి ఎస్?ఐఆర్ అనే కొత్త ఎత్తుగడను వేశాయి. అయితే దీనికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగి లింది. పార్లమెంట్?లో ఈ అంశంపై చర్చించాలని మేము కోరాం. ఈ దేశ ంలో ప్రతి హక్కు కాంగ్రెస్ ఇచ్చిన గిఫ్ట్ అని చెప్పాలి. ఎందుకంటే రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయ స్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించారు. దీని ద్వారా ప్రజాస్వామ్యంలో యువతచేశారు"అని మల్లికార్జున ఖర్గే చెప్పారు.



## బంగాళాఖాతంలో అల్పపీడనం తెలంగాణలో ఈ జిల్లాల్లో రెండురోజులు భారీ వర్షాలు



**హైదరాబాద్:** తెలంగాణలో రాగల నాలుగు రోజులు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. వాయువ్య బంగాళాఖాతం, ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో రాబోయే 24గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని చెప్పింది. ఈ క్రమంలో ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది.

## ఓట్ల చోరీ జరగనీయం


# ఈసీని వదలం

**అరారియా:** బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు సంబంధించి భారత ఎన్నికల కమిషన్ భారతీయ జనతా పార్టీ పై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అదివారంనాడు విమర్శల దాడి కొనసాగించారు. విపక్ష పార్టీలకు వ్యతిరేకంగా ఈసీఐ, బీజేపీ కలిసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. బిహార్‌లోని ఆరారియాలో రాష్ట్రీయ జనతా దళ్ నేత తేజస్వి యాదవ్‌తో కలిసి మీడియా సంయుక్త సమావేశంలో రాహుల్ మాట్లాడారు. బీహార్‌లో ఓట్ల చోరీ జరగనీయమని అన్నారు. సరైన ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ఇవ్వాలని డిమాండ్ చేశారు.'ఎన్నికల కమిషన్ ప్రవర్తనను మార్చడం కోసమే మేము ఒత్తిడి చేస్తున్నాం. వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. బిహార్ ఎన్నికల్లో ఓట్ల చోరీని జరగనీయం. మీరు మహారాష్ట్రలో దొంగిలించారు. హర్యానాలో ఓట్ల చోరీ చేశారు. కర్ణాటకలో ఓట్ల చోరీ జరిగినట్టు చాలా స్పష్టంగా చూపించాం. ఇక్కడ ఎంతమాత్రం ఓట్ల చోరీ జరగనీయం' అని రాహుల్ స్పష్టం చేశారు.జవాబివ్వడంలో ఈసీ విఫలంఓట్ల చోరీ ఆరోపణలపై తామడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడంలో ఈసీ విఫలమైందని రాహుల్ అన్నారు. ఎన్నికల సంఘం తటస్థంగా లేదని, ఈసీఐ, ఎన్నికల కమిషనర్, బీజేపీ కలిసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. రాహుల్ గాంధీ అఫిడిట్ సమర్పించకుంటే ఆరోపణలు నిరాధారమని భావించాల్సి వచ్చిందని ఈసీ చెబుతోందని, అనురాగ్ ఠాకూర్ ఇదే తరహా ప్రెస్‌కాన్ఫరెన్స్ నిర్వహించినప్పటికీ ఆయనను అఫిడవిట్ సమర్పించమని అడగలేదని ఆయన పేర్కొ న్నారు. మహాఘట్‌బంధన్ పోల్ మేనిఫెస్టోపై అడిగినప్పుడు, రైతులకు సంబంధించి చాలా ఐడియాలు ఉన్నాయని, రైతు ప్రయోజనాల పరిరక్షణకు మేనిఫెస్టో కమిటీ కసరత్తు చేస్తోందని చెప్పారు. మహాకూటమిలోని పార్టీలన్నీ బీహార్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు.



## సర్పంచ్, ఎన్నికలు జిల్లా కలెక్టర్లకు

### పంచాయతీరాజ్ శాఖ కీలక ఆదేశాలు




**హైదరాబాద్,** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు అడు గులు పడుతున్నాయి. సెప్టెంబరు మొదటి వార ంలో ఎన్నికల షెడ్యూలు విడుదలయ్యే అవకా శం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నెల 29న జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకుని.. ఆ నివేదికను రాష్ట్ర ఎన్ని కల సంఘానికి అందజేయనున్నారు. దీని ఆధా రంగా ఎన్నికల సంఘం సెప్టెంబరు చివరి నాటికి ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేలా నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వే షన్లు కల్పించడంపై కాంగ్రెస్ ప్రభుత్వం పట్టు దలగా ఉంది. శనివారం జరిగిన కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ (పీఏసీ) సమా వేశంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చ జరిగిం ది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృ త్వంలో ఐదుగురు మంత్రులతో ఒక ఉపస ంఘాన్ని కూడా ఏర్పాటు చేశారు.ఇక స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పంచాయతీరాజ్ శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నెల 29న రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనున్న నేపథ్యంలో.. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రాథమిక వివరాలను మరోసారి సరిచూసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఎక్కడా పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా ఈ ప్రక్రియను చేపట్టారు. పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ సృజన శనివారం జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గ్రామ పంచాయతీలు, వార్డులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల పేర్లు, వాటి సంఖ్యను మరోసారి క్షుణ్ణంగా పరిశీలి ంచి, ఆ వివరాలను వెంటనే రాష్ట్ర పంచా యతీరాజ్ కమిషనర్ కార్యాలయానికి పంపిం చాలని ఆదేశించారు.కొన్ని జిల్లాల్లో గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలుగా మారడం, మరికొన్ని సమీపంలోని మున్సిపల్ కార్పొరే షన్లలో విలీనం కావడం వంటి మార్పుల కార ణంగా స్థానాల సంఖ్యలో గందరగోళం ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఉండేందుకు అధికార ులు అప్రమత్తమయ్యారు. ఒకసారి తుది జాబితా ఖరారైతే, దానికి అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు సీట్ల కేటాయింపు జరగా ల్సి ఉంటుంది. ఇందులో చిన్న పొరపాటు జరిగినా ఎన్నికల ప్రక్రియపై ప్రభావం పడుతు ందని, రాజకీయ విమర్శలకు తావిస్తుందని అధికారులు భావిస్తున్నారు. అందుకే ఈ ప్రక్రియనుకలెక్టర్లపర్యవేక్షణలోనిర్వహిస్తున్నారు.

### రాజీపడని సిద్ధాంతాలతో రాజకీయాల్లో

## ఎదిగిన నేత సురవరం: సీఎం రేవంత్

**హైదరాబాద్:** సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, నల్లగొండ మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి పార్థివ దేహానికి సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. హైదరాబాద్ మఖ్దూం భవన్‌లో ఉన్న ఆయన భౌతికకాయానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు. అనం తరం మీడియాతో మాట్లాడుతూ.. పేదలు, బహుజనుల కోసం పోరాడిన గొప్ప నేత సురవరం సుధాకర్ రెడ్డి అన్నారు. రాజీపడని సిద్ధాంతాలతో రాజకీయాల్లో ఎదిగిన నేత సురవరం అని చెప్పారు. విద్యార్థి దశ నుంచి జాతీయ స్థాయి నేతగా ఎదిగారని వెల్లడించారు. పాల మూరు జిల్లా బిడ్డ జాతీయ స్థాయి నేతగా గర్వకారణమని తెలిపారు. పాలమూరు జిల్లాకు వన్నె తెచ్చిన గొప్పనేతల్లో సురవరం ఒకరన్నారు. అధికారం ఉన్నా లేకున్నా తన సిద్ధాంతాలను ఎప్పుడూ వీడలేదన్నారు. సురవరం కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ఆయన జ్ఞాపకార్థం ప్రభుత్వం ఏదైనా మంచి కార్యక్రమం చేపడుతుందని, దీనిపై మంత్రి వర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ ప్రభుత్వం గొప్ప నేతల పేర్లను పలు సంస్థలకు పెట్టిందని, అదే తరహాలో సుధాకర్ రెడ్డి సేవలను అందరూ స్మరించుకునేలా చేస్తామన్నారు.



## ఎరువులపై అలర్ట్. అధికారులకు

**అమరావతి, ఆగస్టు24:** ఎరువుల లభ్యత, సరఫరాపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుటెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏపీ సీఎస్, డీజీపీ, వ్యవసాయ శాఖ, విజిలెన్స్ అధికారులకు సమీక్ష సమావేశంలో పలు కీలక సూచనలు చేశారు. జిల్లాల వారీగా ఎరువుల లభ్యత, సరఫరా వివరాలపై ఆరా తీశారు. విజిలెన్స్ తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలన్న మార్గనిర్దేశం చేశారు యూరియా, ఎరువుల స్టాక్ చెకింగ్ చేపట్టాలని విజిలెన్స్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు.వ్యవసాయేతర అవసరాలకు యూరియా తరలిపోకుండా కట్టడి చేయాలని సూచించారు. ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కేసులు నమోదు చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఎరువుల ధరలు పెంచి అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. మార్క్‌ఫెడ్ ద్వారా ఎంత మేర ఎరువుల సరఫరా జరుగుతుందనే విషయాన్ని అధికారులు వివరించారు.



## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మడత పెట్టి

## కొట్టే రోజులు త్వరలో: కేటీఆర్

**హైదరాబాద్, ఆగస్టు 24:** ఉప ఎన్నిక వస్తుందని పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలు భయపడుతున్నారని బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మంచి పనులు చేస్తే.. ఉప ఎన్నికలు అంటే భయం ఎందుకని పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై పోటీ చేయాలని.. ఎవరు గెలుస్తారో చూసుకుందమంటూ పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు ఆయన సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డినా?.. కేసీఆరా? అనేది ప్రజలే తేలుస్తారని స్పష్టం చేశారు.ఆదివారం హైదరాబాద్ మియాపూర్‌లోని ఒక ఫంక్షన్ హాల్ వేదికగా శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. దీనికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భ ంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ కాంగ్రెస్ పార్టీ 20 నెలల పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేసీఆర్, కేటీఆర్‌లపై కేసులు నమోదు చేయడం తప్పా అంతకు మించి చేసిందేమి లేదని వ్యంగ్యంగా అన్నారు. శేరిలింగంపల్లిలోని కార్యకర్తలు మాత్రం బీఆర్ఎస్ వైపే నిలబడ్డారని హర్షం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో అరాచకం చేస్తుందని మండిపడ్డారు. దుర్గం చెరువులోని సీఎం రేవంత్ సోదరుడి ఇల్లు కూల్చే దమ్ము ఉందా? అంటూ హైడ్రాకు కేటీఆర్ సవాల్ విసిరారు. గ్రేటర్ హైదరాబాద్ నగరం బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ విషయం అనేక ఎన్నికల్లో రుజువైం దని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్‌ను అద్భుతంగా అభివృద్ధి చేశామన్నారు. హైదరాబాద్ నగరాన్ని తెలంగాణకు గుండెకాయగా కేసీఆర్ చేశారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ సన్నాసి పనుల వలన హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా.. కాంగ్రెస్ నాయకుల దందాలకే పని కొస్తుందని విమర్శించారు. బిల్డర్లు, కాంట్రాక్టర్ల వద్ద ఆర్ ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారంటూ స్వయంగా ప్రధాని మోదీ ఆరోపించిన విషయాన్ని ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. రైతు బంధు, ఆసరా పెన్షన్లు సమర్థవంతంగా అమలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతోందని కేటీఆర్ స్పష్టం చేశారు.



# మృత్యోర్మా అమృతంగమయ



ఇంతక్రితం నగేష్‌ని చూస్తే అసహ్యమేసేది. ఇప్పుడు కోపం వస్తోంది. చంపేయాలన్నంత కోపంపగతో రగిలిపోతున్నాను. నేను పనిచేసే 'ఎథ్నిక్ సీరం ఇన్‌స్టిట్యూట్' నగేష్ స్థాపించి ందే. ఇక్కడ పాముల నుంచి విషాన్ని తీసి, యాంటీవెనం సీరం తయారుచేస్తారు. టాక్సికాలజీలో పీజీ చేసిన నేను ఈ సంస్థలో చేరి నాలుగున్నర సంవత్సరాలు. నగేష్ మీద నాలో రగులుతున్న ప్రతీకారేచ్ఛ వయసు ఆరు నెలలు.'ఎలా చంపాలి?' అని ఎన్ని రాత్రుళ్లు నిద్ర లేకుండా ఆలోచించానో.. పాముల నుండి విషం తీయడం అత్యంత ప్రమాదకరమైన ప్రక్రియ. చిన్న పొరపాటు జరిగినా.. పాముకాటుకి గురి కావల్సిందే! నగేష్‌ని పాము కాటుకి గురిచేయడం కష్టమేమీ కాదు. ఎటొచ్చీ యాంటీవెనం ఇంజెక్షన్ అందుబాటులో లేకుండా చేయాలి. 'అదెలా!?' అనేదే ప్రస్తుతం నా ముందున్న ప్రశ్న.నేను పనిలో చేరిన మొదటి రోజే నన్ను అమితంగా ఆకర్షించిన వ్యక్తి రంగన్. ఐదున్నర అడుగుల పొడవు, నల్లటి శరీరఛాయ.. ఎంత చలాకీగా ఉంటాడో.. ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ.. ఎంత ఒడుపుగా పాముల్ని ఒడిసి పట్టుకుంటాడో.. పాముల నుంచి విషాన్ని పిండటంలో అతని నైపుణ్యాన్ని చూడాల్సిందే. అవన్నీ తన తల్లి తరఫు బంధువులైనట్టు వాటితో ఎంత ప్రేమగా వ్యవహరిస్తాడో.. వాటికి రకరకాల పేర్లు పెట్టి.. 'హాయ్.. ఎలా ఉన్నావు? ఆకలేస్తోందా? ఎందుకీరోజు డల్‌గా ఉన్నావు? నువ్వెంత మంది ప్రాణాల్ని కాపాడబోతున్నావో తెలుసా? యూ ఆర్ ద హీరో' అంటూ వాటిని పలకరిస్తూ ఉంటాడు. అతనితో ప్రేమలో పడ్డాక తెలిసింది.. అతను డిగ్రీ తర్వాత హెర్పిటాలజీ కోర్స్ చేశాడని. తమిళనాడులోని ఇరుల తెగకు చెందినవాడని.. పాముల్ని పట్టుకోవడంలో వాళ్లు నిష్ణాతులు.యేడాదిక్రితం నుంచి జరుగుతున్న సంఘటనలు ఒక్కటొక్కటిగా గుర్తుకు రాసాగాయి..ఆరోజు ఎప్పటికిమల్లే ఇన్‌స్టిట్యూట్ భవనం ముందు కొన్ని క్షణాలు వినమ్రంగా నిలబడ్డాను. ప్రాణాలు హరించే పాము విషం నుంచే ప్రాణాలు కాపాడే యాంటీవెనం తయారుచేస్తున్న ఈ సంస్థ.. నా కళ్లకు పవిత్రమైన దేవాలయంలా కనిపిస్తుంది. అందుకు ఉపయోగపడుతున్న పాములు, గుర్రాలు లోపల కొలువున్న దేవతల్లా అనిపిస్తారు.ముఖద్వారం పక్కన 'హెచ్చరిక: ప్రమాదకరమైన పాములుండే స్థలం' అని రాసి ఉన్న బోర్డ్ ఉంది. బలంగా ఉన్న ఆ ద్వారాన్ని తెర్చుకుని లోపలికెళ్లాను.విశాలమైన గది.. వరుసగా పేర్చి ఉన్న గాజు పెట్టెలు.. వాటిలో అసహనంగా కదులుతున్న రకరకాల పాములు.. దీర్ఘచతురస్రాకారంలో ఉన్న ఆ పెట్టెల్లో.. పాములకు అవసరమైన వేడితోపాటు పల్చటి వెలుతురును అందించే ప్రత్యేకమైన లైట్లు వెలుగుతున్నాయి.నన్ను చూడగానే రంగన్ కళ్లు వింత కాంతితో మెరిశాయి.

"హాయ్ నీల్.. గుడ్ మార్నింగ్" అన్నాడు నవ్వుతూనా పేరు వినీల. రంగన్ నన్ను 'నీల్' అనే పిలుస్తాడు. అతనలా పిలవడం నాకూ ఇష్టమే. నన్ను చూస్తే అతనికి నీలకురింజి పూలు గుర్తొస్తాయట. పన్నెండేళ్లకు ఒకసారి పూసే కురింజి పూలు.. నీలగిరి కొండల మీద నీలంరంగు తివాచీ పర్చినట్టు అత్యంత మనోహరంగా కనిపించే దృశ్యంలా ఉంటానట.అతను ఓ గాజుపెట్టెను తెరిచి, తన చేతిలో ఉన్న పొడవాటి స్నేక్ హుక్‌తో లోపలున్న పాముని బైటికి తీశాడు. అది ఐదడుగుల పొడవున్న నాగుపాము%ౌ %పాముల నుంచి విషం పిండటం రంగన్ పని. వాటి సాయంతో యాంటీవెనం తయారుచేయడం నా బాధ్యత. రంగన్ విషం పిండటంలో దాని కళ్లనుంచి నీళ్లు కారుతున్నాయి.ఎంతటి నేర్పరో చూడాల్సిందే. రంగన్ స్నేక్ హుక్ సాయంతో పాముని అడుగున్నర పొడవున్న ప్లాస్టిక్ ట్యూబ్‌లోకి దూరేలా చేశాడు. పాము తల బ్యూబ్‌లోంచి కొద్దిగా బైటికి రాగానే.. చేత్తో దాని తల దగ్గర పట్టుకుని ట్యూబ్‌ని లాగేశాడు. టేబుల్ మీద సిద్ధంగా పెట్టుకున్న గాజుగిన్నెని తీసుకున్నాడు. దాని మూతి పల్చటి ప్లాస్టిక్‌తో బిగించి ఉంది. నాగుపాము తలమీద బొటనవేలు పెట్టి, దాని నోరు తెరిచి, గిన్నె అంచుకి ఆనించి.దాని కళ్లనుంచి నీళ్లు కారుతున్నాయి.. మెల్లగా అదుముతూ పట్టుకున్నాడు. దాని కోరలు అందులో దిగబడి, బొట్లుబొట్లుగా గిన్నెలోకి పసుపుపచ్చ రంగులో బంగారంలా మెరుస్తున్న విషం జారింది. విషం పిండటం పూర్తయ్యాక, పాముని గాజు పెట్టెలోకి వదిలాడు.

నాగుపాము వైపు మెచ్చుకోలుగా చూస్తూ.. "థ్యాంక్యూ బ్రదర్! నీ కష్టం వృథా పోదు. చాలామంది ప్రాణాల్ని కాపాడటానికి పనికొస్తుంది. నీకు సంతోషమేగా! నీకో కానుకనివ్వనా?" అంటూ ప్లాస్టిక్ కంటెయినర్లో ఉన్న ఎలుకల్లోంచి ఓ ఎలుకను పట్టుకారుతో పట్టుకుని, గాజుపెట్టెలోకి విసిరేసి తాళం వేశాడు.'ఎక్సలెంట్!' అంటూ అతని వైపు మెచ్చుకోలుగా చూసి, మొదటి అంతస్తులో ఉన్న లాకర్ రూం వైపు నడిచాను. ఆ గదిలో ఓవైపు మైనస్ నలభై డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలో విషాన్ని భద్రపరిచే రిఫ్రిజిరేటర్లు ఉన్నాయి. మరో వైపున్న రిఫ్రిజిరేటర్లలో యాంటీవెనం వయల్స్ భద్రపరిచి ఉన్నాయి. విషం ఉన్న బాటిల్‌లోంచి సిరంజితో కొద్దిపాటి విషాన్ని తీసుకుని.. గుర్రాలున్న ఎన్‌క్లోజర్‌లోకి ప్రవేశించాను.వాటిల్లో నాకు చాలా ఇష్టమైన గుర్రం షిఫా. షిఫా అంటే.. హీలింగ్ అని అర్థం. నేను రావడం గమనించిన షిఫా.. తన మెడను నావైపు సాచింది. దాని మెడను ప్రేమగా కౌగిలించుకుని, జూలుని మెల్లగా దువ్వసాగాను. షిఫా సంతోషంతో వింత శబ్దాలు చేయసాగింది."నేనంటే నీకెంతిష్టమో.. నాక్కూడా నువ్వంటే అంతిష్టం. ప్రజల ప్రాణాలు కాపాడటానికి నువ్వు చేస్తున్న త్యాగం చాలా గొప్పది" అన్నాను.నా మాటలు షిఫాకు అర్థం కావని తెలుసు. కానీనా ఆంతర్యం దానికి తెలుసు."తయారుగా ఉన్నావా? నీలోకి విషం ఎక్కించబోతున్నాను" అన్నాను దాని కళ్లలోకి చూస్తూ.అది గట్టిగా సకిలించింది. నా చెవులకది.. 'యస్! నేను రెడీ' అన్నట్టు వినిపించింది.అదే సమయంలో నగేష్ వచ్చి నా పక్కన నిలబడ్డాడు. అతని వయసు నలభైకి దగ్గరగా ఉంటుంది. భార్య ఆత్మహత్య చేసుకుని చనిపోయిందని నేను చేరిన కొత్తలో చెప్పాడు. అప్పటినుంచి నావెంట శనిగ్రహంలా పడుతున్నాడు. నన్ను ప్రేమిస్తున్నాడట. 'పెళ్లి చేసుకుందాం!' అంటూ వేపుక తింటున్నాడు."నేనా గుర్రమంత విలువ కూడా చేయనా? దాని మెడని ఎంత ప్రేమగా కౌగిలించుకున్నావో చూశాగా. నాకా అదృష్టం ఎప్పుడు కలుగచేస్తావు?" అన్నాడు.నేనేమీ సమాధానం ఇవ్వకుండా షిఫాకు ఇంజెక్షన్ ఇవ్వడంలో మునిగిపోయాను."సమాధానం చెప్పవేంటి? నీ అనుగ్రహం కోసం ఎదురుచూస్తున్నానని తెలుసుగా. ఎప్పుడు కరుణిస్తావు?" అన్నాడు మళ్లా.మరో గుర్రానికి ఇంజెక్షన్ ఇవ్వడానికి వెళ్తున్నప్పుడు నా వెనకే వచ్చాడు."నువ్వు షిఫాని ప్రేమగా తాకినా.. నా గుండె జెలసీతో మండిపోతుందని తెలుసా?" అన్నాడు.దానిక్కూడా నేనేమీ సమాధానం ఇవ్వలేదు."ఆ రంగన్ గాడిలో ఏముందని వాడితో సన్నిహితంగా ఉంటున్నావు? వాడు ట్రైబల్. ఎంత నల్లగా ఉంటాడో గమనించావా? పాలమీగడ లాంటి నీ ఒంటి రంగుకి వాడి కాకి నలుపుకి ఏమైనా జోడీ కుదుర్తుందా? నన్ను చూడు. అందంగా లేనా? ఎందుకు నన్ను కాదంటున్నావు?" అన్నాడు.

"మీకు తెలుసు. నేనూ, రంగన్ ప్రేమలో ఉన్నామని. తొందరలోనే పెళ్లి చేసుకోబోతున్నామని తెలిసి కూడా ఇలా వెంటబడటం సంస్కారం కాదు. ఇక రంగంటారా? రంగన్ చర్మం రంగు నలుపు. కానీ అతని హృదయం మాత్రం స్వచ్ఛమైన తెలుపు. అతను ట్రైబల్ అని అన్నారు కదా. ట్రైబల్స్ మనుషులు కారా? కుళ్లూ కుతంత్రాలు తెలియని, అమాయకమైన వేరుపడిన రక్తాన్ని షిఫా శరీరంలోకి తిరిగి ఎక్కించడం కోసం గుర్రాలశాలలోకి వెళ్తూ, బాధతో కూడిన సకిలింపులు విని, ఏమైందో అని కంగారుపడుతూ పరుగెత్తాను.నగేష్.. చర్నాకోలాతో షిఫాని దారుణంగా కొట్టడం కళ్లబడింది. అతని చేతుల్లోంచి చర్నాకోలాని లాక్కుని దూరంగా విసిరేస్తూ.."దాన్నెందుకలా కొడుతున్నారు?" అని కోపంగా అడిగాను." దీన్ని లక్షలు పోసి కొన్నది నేను. దీనికి తిండిపెట్టి పోషిస్తోంది కూడా నేనే. ఇది నన్ను కదా ఇష్టపడాలి. నన్ను చూసి బుసలు కొడ్తోంది. పళ్లు బైటికి పెట్టి, కళ్లు పెద్దవి చేసి, కరవడాని కొచ్చింది. ఈసారికి కొట్టి వదిలేశాను. మరోసారి ఇలా చేస్తే తుపాకీతో కాల్చిపారేస్తాను" కోపంతో అనేసి అక్కణ్నుంచి విసురుగా వెళ్లిపోయాడు.షిఫా వైపు బాధగా చూశాను. దాని కళ్లనుంచి నీళ్లు కారుతున్నాయి. అది ఓదార్పు కోసం తన మెడని నా మెడకు ఆనించింది. దాని జుట్టుని ప్రేమగా దువ్వుతూ.."సారీ షిఫా! నా మీదున్న కోపాన్ని నీమీద చూపించాడు" అన్నాను.

రక్తం తిరిగి ఎక్కించాక, యాంటి సెప్టిక్ ఆయింట్మెంట్ తెచ్చి, దాని ఒంటి మీదున్న గాయాలకు పూస్తున్నప్పుడు అనాయాసంగానే నా కళ్లల్లో నీళ్లు తిరిగాయి.దాని కళ్లనుంచి నీళ్లు కారుతున్నాయి.

# మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

## - అధ్యక్షునిగా అయిత పరంజ్యోతి

**చేగుంట ఆగస్టు 24 మెదక్ టుడే న్యూస్**

మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యవర్గం చేగుంట శుభమస్తు ఫంక్షన్ హాల్ లో ఆదివారం రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ పర్యవేక్షకులు బి మల్లేష్ గౌడ్, జిల్లా యువజన క్రీడల శాఖ బాధ్యులు జి రాజు, ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి మెదక్ జిల్లా జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్ సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ ఏ కృష్ణ ల పర్యవేక్షణలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది గత 8 సంవత్సరాల నుండి జిల్లా వాలీబాల్ క్రీడాకారులకు సేవలందించిన సౌమ్యుడు సంఘ సేవకర్త మూడవసారి అధ్యక్షునిగా అయిత పరంజ్యోతి, ఉపాధ్యక్షులు శృతి గీత, జనరల్ సెక్రెటరీ కమ్మరి రవీందర్, కోశాధికారి జిన్నారం మైపాల్ రెడ్డి, సహాయ కార్యదర్శులు ఏ మహేందర్ గౌడ్, అల్లి నరేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మహేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ జి రాజేందర్, ఏ ప్రవీణ్ యాదవ్, ఎండి ఇర్ఫాన్, డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ పెంటా గౌడ్, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



# ప్రజా దర్బార్ కు అనూహ్య స్పందన



## - ఎమ్మెల్యే ను కలిసిన ప్రజలు.
## - ప్రజల సమస్యల సత్వర పరిష్కారం.

**మెదక్ ఆగస్టు 24 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కారం కోసం ఆదివారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖాముఖి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల నుండి స్వయంగా సమస్యలను అడిగి తెలుసుకుని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కారం కోసం అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గం ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకొని వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని అప్పటికప్పుడే సమస్యల పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. భవిష్యత్తులో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ నియోజకవర్గంలో చేయడం జరిగిందని అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజల కోసం పనిచేస్తుందని గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరి సమస్యలను తీర్చడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ మండల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు

**మెదక్ రెస్టు 24 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, మాట్లాడుతూ.. విద్యాసంస్థలలో ర్యాగింగ్ చేయడం నేరం, ర్యాగింగ్ లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు" అని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.1997 నుండి అమల్లో ఉన్న "ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్ట్" ప్రకారం ర్యాగింగ్ ఒక క్రిమినల్ నేరం.విద్యార్థులు తోటి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే క్రిమినల్ కేసులు, విద్యాసంస్థల నుండి తొలగింపు, భవిష్యత్తులో విద్యా%-%ఉద్యోగ అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు.సీనియర్లు జూనియర్లను వేధించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమని హెచ్చరించారు.అలాగే, విద్యాసంస్థల యాజమాన్యం పట్ల కూడా ఎస్పీ గారు ఆదేశాలు జారీ చేశారు:ప్రతి కళాశాలలో యాంటీ%-%ర్యాగింగ్ కమిటీలు, స్క్వాడ్‌లు ఏర్పాటు చేయాలి.

కొత్తగా చేరిన విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలి. అవగాహన కార్యక్రమాలు, సెమినార్లు, వర్క్‌షాప్‌లు నిరంతరంగా నిర్వహించాలి.విద్యార్థులు ఎటువంటి వేధింపులు, దౌర్జన్యాలు ఎదుర్కొన్నా కళాశాల యాజమాన్యనికి లేదా నేరుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ర్యాగింగ్ అనేది విద్యార్థుల వ్యక్తిగత భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.విద్యార్థుల పిర్యాదు కోసం డయల్ 100 లేదా మెదక్ పోలీస్ కంట్రోల్ రూమ్: 091 87126 57888 గాని పిర్యాదు చేయాలి.ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.



# ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేత

**పాపన్నపేట, ఆగస్టు 24 మెదక్ టుడే న్యూస్:**

ప్రధాన రహదారి విస్తరణ,వంతెన వద్ద తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ నాయకులు ఆదివారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు వినతి పత్రం అందజేశారు. పాపన్నపేట నుండి కొంపల్లి వరకు 10 కిలోమీటర్ల సింగిల్ రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందని,అనేక మూల మలుపులు ఉండడం,మండల కేంద్రానికి రాకపోకలు సాగించే ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారని డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయవాలని,కొత్తపల్లి వంతెన వద్ద పెండింగ్ లో ఉన్న అనుసంధాన తారు రోడ్డు నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈసందర్భంగా మెదక్ కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి,బాబర్,శ్రీనివాస్ ఉన్నారు.




RNI NO : TELTEL/2023/88524

మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...



# మేడిపల్లి హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి




**మేడిపల్లి :** హత్య కేసులో సంచలన విషయాలు బయటకు వచ్చాయి. స్వాతిని చంపేందుకే వికారాబాద్ నుంచి హైదరాబాద్ తీసుకొచ్చానని మహేందర్ రెడ్డి పోలీసుల విచారణలో వెల్లడించాడు. రెండు నెలల క్రితమే హైదరాబాద్ షిఫ్ట్ అయ్యామని తెలిపాడు. ప్రేమించి పెళ్లి చేసుకున్నప్పటికీ మహేందర్ కు భార్యపై విపరీతమైన అనుమానం ఉండేది. స్వాతి గర్భవతి అయినప్పటి నుంచి ఈ అనుమానం మరింత పెరిగింది. ఈ నేపథ్యంలోనే స్వాతిని అత్యంత కిరాతకంగా నరికి చంపానని మహేందర్ అంగీకరించాడు. ఇంటి ఓనర్స్ లేని సమయం చూసి భార్య హత్యకు ప్లాన్ చేశాడు. అనుకున్న ప్రకారం స్వాతిని చంపేసి శరీర భాగాలని రంపంతో ముక్కలుగా ముక్కలుగా కోశాడని పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన ప్రకారం, కాళ్లు, చేతులు, తల భాగాలను కవర్లలో ప్యాక్ చేసి తీసుకెళ్లి మూసిలో పడవేశాడు. పొట్ట భాగాన్ని మాత్రం కట్ చేయకుండా ఇంట్లోనే ఉంచాడు. దీంతో ఇంటి నుంచి తీవ్రమైన దుర్వాసన రాసాగింది. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమందించారు.

# ఓఆర్ఆర్ పరిధిలో పెరగనున్న భూముల ధరలు



**హైదరాబాద్ :** ఔటర్ రింగు రోడ్డు లోపలి, వెలుపలి ప్రాంతాల్లో భూముల ధరలు పెరగనున్నాయి. ఈ మేరకు రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువను సవరించేందుకు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కసరత్తు చేస్తోంది. ఇటీవల జీహెచ్ఎంసీ 20 పురపాలక సంఘాలు, 7 నగరపాలక సంస్థల పరిధిలో ఉన్న భూముల మార్కెట్ విలువ సవరణపై జిల్లా అదనపు కలెక్టర్ నేతృత్వంలోని కమిటీలు సమావేశమయ్యాయి. ఈ కమిటీలు ప్రధాన రహదారులు, వాణిజ్య ప్రాంతాల్లో ప్రస్తుతం ఉన్న ధరలను, వాటిని సవరించే అవకాశాలను చర్చించి, ప్రభుత్వానికి సిఫార్సులు పంపాయి. ముఖ్యమంత్రి స్థాయిలో కూడా ఈ విషయంపై ఇప్పటికే చర్చ జరిగింది. రాబోయే మంత్రి మండలి సమావేశంలో ఈ సవరణకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. మంత్రివర్గం ఆమోదం తెలిపితే.. ఈ సవరించిన ధరలపై ప్రజల అభిప్రాయాలను కోరేందుకు రిజిస్ట్రేషన్ల శాఖ తన వెబ్‌సైట్‌లో వాటిని అందుబాటులో ఉంచుతుంది. ప్రజాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందని రిజిస్ట్రేషన్ల శాఖ వర్గాలు తెలిపాయి. ఈ మార్కెట్ విలువ సవరణ ముఖ్యంగా రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడానికి, రియల్ ఎస్టేట్ లావాదేవీలలో పారదర్శకతను పెంచడానికి ఉద్దేశించినదని అధికారులు తెలిపారు. సవరించిన ధరలు అమల్లోకి వస్తే, ఇళ్లు, భూముల కొనుగోలుదారులకు రిజిస్ట్రేషన్ ఖర్చు పెరిగే అవకాశం ఉంది.

# కిషన్‌రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారు మంత్రి తుమ్మల ఫైర్




**హైదరాబాద్, ఆగస్టు24:** యూరియా పక్కదారి పట్టిందనే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలను తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తీవ్రంగా ఖండించారు. వాస్తవాలు పక్కదారి పట్టేలా కిషన్ రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని ధ్వజమెత్తారు. ఆదివారం తెలంగాణ సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మీడియాతో మాట్లాడారు. 11ఏళ్లుగా లేని యూరియా కొరత ఇప్పుడు ఎందుకు వచ్చిందో కిషన్ రెడ్డికి తెలియదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు. యూరియా సరఫరాలో జియో పాలిటిక్స్, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఎర్ర సముద్రంలో నౌకాయనం నిలవడంతో యూరియా ఇంపోర్ట్ ఆగిపోయిందని చెప్పుకొచ్చారు. కిషన్ రెడ్డి డిమాండ్‌కు తగ్గ స్థాయిలో సరఫరా లేదని చెబుతూనే మరోపక్క యూరియా పక్కదారి పడుతోందని ఆరోపణలు చేయడం వారి ద్వంద వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. యూరియా దిగుమతులు లేక దేశీయంగా ఉత్పత్తి డిమాండ్‌కు తగ్గ స్థాయిలో లేక నెలకొన్న కొరతపై వాస్తవాలు దాచిపెడుతున్నారని ఫైర్ అయ్యారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో యూరియా కొరత నెలకొంటే రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లడం కిషన్ రెడ్డి స్థాయికి తగదని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రెండు వారాలుగా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అయినా దొరకని యూరియా




**చేగుంట, ఆగస్టు 24 :** పంటలకు సకాలంలో ఎరువులు అందివ్వాలన్న రైతన్న ఆశలు అడియాసలే అవుతున్నాయి. మెదక్ జిల్లా చేగుంట మండలంలో గత కొన్ని రోజులుగా యూరియా దొరకక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత రెండు వారాలుగా యూరియా కోసం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉదయాన్నేఆగ్రోస్ సేవా కేంద్రాలు, ప్రాథమిక పరపతి సంఘాలు, ఎరువుల దుకాణాల వద్ద యూరియా కోసం పెద్ద ఎత్తున క్యూలైన్‌లో నిలబడ్డ ఎరువులు దొరకడం లేదు. ఒక ఎరువుల కేంద్రానికి 200 నుంచి 250 బస్తాలు వస్తే ఆరు, ఏడు వందల మంది వేచి చూసినా ఫలితం లేదు. ఆధార్, పట్టా పాస్ బుక్‌కు యూరియా సంచి ఇస్తున్నారు. యూరియా కోసం ఐదు నుంచి ఆరు వందల మంది రైతులు వస్తే 200 మంది రైతులకు కూడా యూరియా బస్తాలు దొరకడం లేదు. ఎరువులు దుకాణాల వద్ద పోలీసుల పహారాలో ఎరువుల బస్తాలను పంపిణీ చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రైతులకు కావలసిన యూరియా బస్తాలను అందుబాటులో ఉంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# గణేష్ ఉత్సవాలు సాంప్రదాయంగా ఉండాలి సాంప్రదాయంగా చేస్తే బహుమతులు



**తిమ్మాపూర్, ఆగస్టు23:** మండలంలోని గణేష్ ఉత్సవ కమిటీ శాంతి సమావేశాన్ని ఎల్ఎండీ పోలీస్టేషన్ ఆవరణలో ఎస్ఐఐ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సీఐ సదన్ కుమార్, ట్రాన్స్కో ఏఈ మాటూరి వీరాచారి, ఎంపీడీవో సురేందర్ తో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఆయా శాఖల అధికారులు నిర్వహకులకు పలు సూచనలు చేశారు. సంప్రదాయబద్ధంగా ఉత్సవాలు నిర్వహిస్తే బహుమతులు అందజేస్తామన్నారు. మొదటి బహుమతి రూ.5016, రెండవ రూ.3016, మూడో రూ.2016 నగదును నిర్వహకులకు అందజేస్తామన్నారు. ప్రతీ మండపం వద్ద జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్, పారిశుద్ధ్యం పర్యవేక్షణ ఉండాలన్నారు. జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సయ్యద్ అన్వర్, ఉత్సవ కమిటీ నిర్వహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వీరిది ప్రభుత్వ హత్యే తిమ్మాపూర్ డెంగ్యూ మరణాలపై హరీష్ రావు ఫైర్



**సిద్దిపేట జిల్లా, తిమ్మాపూర్:** సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో డెంగ్యూ జర్వంతో చనిపోయిన మహేష్ (35), శ్రవణ్ కుమార్ (15) అనే యువకుల కుటుంబాలను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తిమ్మాపూర్ గ్రామంలో 40 నుండి 50 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో వైరల్ ఫీవర్ చికిత్స కోసం వెళ్లినా ప్రయోజనం లేక.. గ్రామ ప్రజలు ప్రైవేటు వైద్యం కోసం అప్పుల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో స్పెషల్ డ్రైవ్ పెట్టామని.. ఇప్పుడు మాత్రం ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పోయిందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్యం లోపించి గ్రామాలన్నీ పడకేశాయని.. తిమ్మాపూర్‌లో ఇద్దరు యువకులు డెంగ్యూతో మృత్యువాత పడటానికి రేవంత్ సర్కార్ నిర్లక్ష్యమే కారణమని ఫైర్ అయ్యారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే..ఓ పక్క పారిశుద్ధ్య సమస్యల కారణంగా ప్రజలు డెంగ్యూతో మంచాలెక్కుతున్నారు. తిమ్మాపూర్‌లో ఇద్దరు యువకులు చికిత్స దొరక్క అన్యాయంగా చనిపోయారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే. మరో పక్క గ్రామపంచాయితీల్లో నిధుల్లేక సెక్రటరీలు సొంత డబ్బులు ఖర్చు పెట్టి అప్పుల పాలయ్యారు. సమ్మె నోటీసులు ఇచ్చినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్రపోతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. తిట్టుడు బంద్ జేసి.. పాలన చెయ్..అసలు మీరేం పాలన చేస్తున్నారు.. ఎంత సేపు ప్రతిపక్ష నాయకులపై పడి ఏడవడం.. కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీని ఇబ్బంది పెట్టడం తప్ప అని.. రేవంత్ సర్కార్ పై సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బార్లలో మందులు ఫుల్ అని.. ఆస్పత్రుల్లో మందుల్ నిల్ అని మండిపడ్డారు. ఎంతసేపూ వైన్స్, బార్లు పెడతా అంటుంటారే తప్ప ఒక బస్తా యూరియా మాత్రం ఇవ్వలేకపోతున్నారని విమర్శించారు. కేసీఆర్ హయాంలో ఊర్లకు యూరియా లారీలు వచ్చాయి. 26 వేల మెట్రిక్ టన్నుల యూరియా గజ్వేల్ రేక్ పాయింట్లో పెట్టాం. కానీ, రేవంత్ హయాంలో ఒక్క యూరియా బస్తా దొరికితే లాటరీ దొరికిన పరిస్థితి. ఇకనైనా సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో కూర్చుని నీతులు చెప్పడం మానుకోవాలి. తిట్టుడు బంద్ జేసి పాలనపై దృష్టి పెట్టాలని హరీష్ రావు హితవు పలికారు.

# పాలమూరు జిల్లా బిడ్డ జాతీయ నేతగా ఎదగడం గర్వకారణం



**హైదరాబాద్, ఆగస్టు 24:** ఎక్కడ రాజీ పడని సిద్ధాంతాలతో రాజకీయాల్లో ఎదిగిన నేత సురవరం సుధాకర్ రెడ్డి అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఆదివారం హిమయత్ నగర్‌లోని సీపీఐ కార్యాలయం ముఖ్దుం భవన్‌లో సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి సీఎం రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పేదలు, బహుజనుల కోసం పోరాడిన నేత సురవరం సుధాకర్ రెడ్డి అని పేర్కొన్నారు. విద్యార్థి నేత నుంచి జాతీయ స్థాయి నేతగా ఆయన ఎదిగిన తీరును ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. పాలమూరు జిల్లా బిడ్డ జాతీయ నేతగా ఎదగడం గర్వకారణమన్నారు. అధికారం ఉన్నా.. లేకున్నా ఆయన ఎప్పుడూ తన సిద్ధాంతాలను వీడలేదని చెప్పారు. పలువురు మంత్రులు, వివిధ పార్టీల ఎమ్మెల్యేలతోపాటు వామపక్ష నేతలు.. సురవరం సుధాకర్ రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. సురవరంకు ఘనంగా కేటీఆర్ నివాళి..సీపీఐ సీనియర్ నేత, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి లేని లోటు పూడ్చ లేనిదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి.. ఆయనకు ఘనంగా కేటీఆర్ నివాళులుర్పించారు. అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. ఎన్నో విప్లవ ఉద్యమాలు, ప్రజా ఉద్యమాలతోపాటు తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర వహించడం ద్వారా తనకుంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని వివరించారు. పెద్దలు సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి ఉద్యమాల నుంచి రాష్ట్ర స్థాయికి.. అక్కడి నుంచి జాతీయ స్థాయి వరకు ఆయన ఎదిగారని గుర్తు చేశారు. ఆయన మరణం.. తమకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని చెప్పారు. ప్రజా సమస్యల పట్ల ఆయన క్రియాశీలకంగా పని చేశారంటూ ఆయన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఒక ప్రత్యేక గుర్తింపు ఇక తెలంగాణ ఉద్యమం సమయంలో జాతీయ స్థాయిలో సురవరం గారితో తనకు కలిసి పనిచేసే అవకాశం కలిగిందని తెలిపారు. సురవరం సుధాకర్ రెడ్డికి నివాళులు అర్పించిన వారిలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్‌తోపాటు మాజీ ఎంపీ వినోద్ కుమార్, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ నేతల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే హైడ్రా పనిచేస్తుంది కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్:** హైడ్రా అరాచకాలతో హైదరాబాద్ నగర వృద్ధి అతలాకుతలమైందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌లో సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి అక్రమంగా కట్టిన ఇంటిని కూల్చే దమ్ము హైడ్రాకు ఉందా అని ప్రశ్నించారు. పేదల ఇళ్లు కూలగొడుతున్న హైడ్రా, పెద్దల జోలికి మాత్రం వెళ్లడం లేదని మండిపడ్డారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కూకట్‌పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ హైడ్రా తన ఇల్లు కూల్చివేస్తుందన్న భయంతో ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే హైడ్రా పని చేస్తుందని ఆరోపించారు. పేదవాళ్ల కడుపు కొట్టడం, బిల్డర్లను బెదిరించడం, ఆర్ఆర్ టాక్స్ పేరుతో వసూళ్లు చేస్తున్నారని ప్రధానమంత్రి స్వయంగా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన వర్సెస్ కాంగ్రెస్ 20 నెలల పాలనబీఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఎన్నడూ రియల్ ఎస్టేట్‌లో నాయకులు వేలు పెట్టలేదని, కబ్జాలు, గూండాగిరి చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. కానీ 20 నెలల్లోనే హైడ్రా పేరుతో కాంగ్రెస్ నాయకులు అరాచకం సృష్టించారని దుయ్యబట్టారు. కోర్టు ఆర్డర్ ఉన్నా కూడా పట్టించుకోకుండా పేదల ఇళ్లు కూల్చివేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్లలో రెండు లక్షల 85 వేల కోట్ల అప్పు చేస్తే, రేవంత్ రెడ్డి 20 నెలల్లోనే రెండు లక్షల 20 వేల కోట్ల అప్పు చేశారని విమర్శించారు. కేసీఆర్ ఆ అప్పుతో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అత్యాధునిక ఆసుపత్రులు, మురుగునీటి శుద్ధి కేంద్రాలు కట్టారని, కానీ రేవంత్ ఒక్క కొత్త బ్రిడ్జి కానీ, మోరీ కానీ కట్టిండా అని ప్రశ్నించారు. కేసీఆర్ 70 లక్షల మంది రైతు ఖాతాల్లో 70 వేల కోట్లు వేస్తే, రెండు లక్షల కోట్ల అప్పు చేసిన రేవంత్ ఏం చేశారని నిలదీశారు. 200 ఉన్న పెన్షన్‌ను కేసీఆర్ ప్రభుత్వం 2000 చేస్తే, రేవంత్ ఏం చేసిండని అడిగారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్ల కాలంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని కేటీఆర్ అన్నారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉండేవారని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎం అయిన ఆరు నెలల్లోనే తీవ్ర విద్యుత్ సమస్యను పూర్తిగా పరిష్కరించి, ఇళ్లలో, షాపుల్లో కనిపించే ఇన్వర్టర్లు, జనరేటర్లను కనిపించకుండా చేశారని చెప్పారు. హైదరాబాద్‌ను కులం, మతం, ప్రాంతం పేరు మీద రాజకీయాలు చేయకుండా, అన్నదమ్ములుగా ఏ పంచాయతీ లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి చూపించామని అన్నారు. హిందూ ఆడబిడ్డలకు దసరా కానుకలు, ముస్లిం పేదలకు రంజాన్ తోఫాలు, క్రైస్తవులకు క్రిస్మస్ గిఫ్టులు ఇచ్చి పండుగలకు ప్రాధాన్యతనిచ్చినట్లు తెలిపారు. తెలంగాణకు గుండెకాయగా హైదరాబాద్‌ను కేసీఆర్ మార్చారని, అందుకే 2023లో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కాంగ్రెస్‌కు రాకుండా, మొత్తం గులాబీ జెండాకే నగర ప్రజలు ఓట్లు వేశారని అన్నారు.

# త్వరలో ఆ పని కూడా చేయబోతున్నాం హైడ్రా కమిషనర్ కీలక కామెంట్స్



**హైదరాబాద్:** నగరంలోని చెరువుల వద్ద ఉన్న బోరు బావుల నీటిలో పాదరసం, కాడ్మియం వంటి హానికర రసాయనాలు ఉన్నాయని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కలుషిత నీటితో పండిస్తున్న ఆహార ధాన్యాలలో క్యాన్సర్ కారకాలు ఉన్నాయని జాతీయ పోషకాహార సంస్థ గుర్తించిందని ఆయన తెలిపారు. శనివారం బషీర్‌బాగ్‌లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం "మీట్ ది ప్రెస్" కార్యక్రమంలో రంగనాథ్ మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. భవిష్యత్తు తరాలకు వందేళ్ల పాటు ఎలాంటి సమస్యలు లేకుండా ఉండేందుకు హైడ్రా సంస్థ కృషి చేస్తోందని ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్పష్టమైన వైఖరి ఉందని చెప్పారు. త్వరలోనే హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేయబోతున్నామని రంగనాథ్ వెల్లడించారు. హైడ్రా ఏర్పాటైన తొలి రెండు నెలల్లో చేపట్టిన కూల్చివేతల విషయంలో కొన్ని పొరపాట్లు జరిగాయని రంగనాథ్ అంగీకరించారు. భూయజమానులకు మాత్రమే నోటీసులు ఇచ్చి కూల్చివేతలు చేపట్టామన్నారు. దీనివల్ల అద్దెకు ఉంటున్న వారు నష్టపోయారని తెలిపారు. ప్రస్తుతం అద్దెదారులకు కూడా నోటీసులు ఇచ్చి, ఖాళీ చేసేందుకు తగిన సమయం ఇస్తున్నామని హైడ్రా కమిషనర్ వివరించారు. హైదరాబాద్ నగరంలో వాతావరణ మార్పులు వేగంగా జరుగుతున్నాయని, వాతావరణ అంచనాల్లో కచ్చితత్వం పెరగాలంటే మరిన్ని ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అమీర్‌పేటలోని అంబేద్కర్‌నగర్ బస్తీలో ముంపు సమస్యను తగ్గించడానికి చర్యలు తీసుకుంటు న్నామని వెల్లడించారు. పాతబస్తీలోని సల్కం చెరువులో నిర్మించిన ఫాతిమా కాలేజీ అయినా, మేడ్చల్ జిల్లాలోని మల్లారెడ్డి కాలేజీ, పల్లా రాజేశ్వర్‌రెడ్డి కాలేజీలైనా హైడ్రాకు సమానమేనని, ఎఫ్టీఎల్ (పూర్తి ట్యాంకు స్థాయి) నిబంధనలు అందరికీ ఒకేలా వర్తిస్తాయని చెప్పారు. నాలాల హద్దులను శాస్త్రీయ పద్ధతిలో నిర్ధారించి, వాటికి నోటిఫికేషన్ కూడా ఇస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు.

# అన్నం పెట్టే రైతు అడుక్కునే స్థాయికి కాంగ్రెస్ పాలనలో మళ్లీ పాత రోజులు : ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



**శివ్వంపేట, ఆగస్టు 24 :** దేశానికి అన్నం పెట్టే రైతును అడుక్కునే స్థాయికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుస్తుందని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం మండల కేంద్రమైన శివ్వంపేటలో మబ్బుల నుంచి యూరియా కోసం ఇటుకలు, చెప్పులు క్యూలైన్‌లో పెట్టి అనేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడారు. రైతులతో అక్కడే నర్సాపూర్, తూప్రాన్ ప్రధాన రహదారిపై ధర్నాకు ఉపక్రమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మార్పు రావాలి అంటూ ప్రచారం చేసి తీరా పాత రోజులలోకి నెట్టివేసిందన్నారు. ప్రభుత్వం వద్ద ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్ల రైతులు పంటలు కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి పంటలు వేసుకుంటే యూరియా సరఫరా లేక పనులన్నీ మానుకొని రోడ్డు ఎక్కాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఒక్క రైతుకు ఒక్క యూరియా సంచి ఇస్తే పంట దిగుబడి ఏవిధంగా వస్తుందని అన్నారు. రైతులు ఎన్ని అవస్థలు పడుతున్నా కనీస వసతులు మంచినీరు సైతం ఇచ్చేవారు కరువయ్యారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు సరైన సమయానికి ఎరువులు యూరియాను అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక లేక కేంద్ర ప్రభుత్వం మీద నెట్టి వేయడం, బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం మీద నెట్టివేయడం వారికి పరిపాటిగా మారిపోయిందన్నారు. అంతకు ముందు అధికారులతో మాట్లాడి మరో రెండు లోడ్ల యూరి యాను అందుబాటులోకి తీసుకురావాలని లేని పక్షంలో యూరి యా వచ్చేవరకు రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణ గౌడ్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, రైతులు ఉన్నారు.

మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
మంగళవారం, ఆగస్టు 25 2025

# 'స్పీకర్ పదవి గౌరవాన్ని పెంచే దిశగా కృషి చేయాలి': అమిత్ షా



**న్యూఢిల్లీ, ఆగస్టు 24 :** స్పీకర్ పదవి గౌరవాన్ని, ఆ గౌరవాన్ని కాపాడుకోవడంలోని ప్రాముఖ్యతను కేంద్ర హోం మంత్రి అమిత్ షా విశదీకరించారు. ప్రభుత్వం, ప్రతిపక్షాలు రెండూ సభ నియమాల ప్రకారం కచ్చితంగా సభా కార్యకలాపాలు జరిగేలా చూసుకోవాలని అమిత్ షా నొక్కి చెప్పారు. ఢిల్లీ శాసనసభలో రెండు రోజుల అఖిల భారత స్పీకర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ ఇవాళ కేంద్ర మంత్రి అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. చారిత్రాత్మకంగా, తమ గౌరవాన్ని కోల్పోయిన అసెంబ్లీలు 'భయంకరమైన పరిణామాలను' ఎదుర్కొన్నాయని కూడా ఈ సందర్భంగా అమిత్ షా హెచ్చరించారు.స్పీకర్ పదవి గౌరవాన్నిపెంచడానికి నాయకులు కృషి చేసేలా ఈ అఖిల భారత స్పీకర్ల సమావేశం అవకాశాన్ని కల్పిస్తుందని అమిత్ షా అన్నారు. 'స్పీకర్ పదవి గౌరవాన్ని పెంచే దిశగా మనమందరం కృషి చేయడానికి ఇది ఒక అవకాశం. మన దేశ ప్రజల సమస్యలను లేవనెత్తడానికి నిష్పాక్షిక వేదికను అందించడానికి మనం పరితపించాలి. సభల్లో ప్రభుత్వం, ప్రతిపక్షాలు నిష్పాక్షిక వాదన చేయాలి. సభ పనితీరు.. సంబంధిత సభ నియమాల ప్రకారం జరిగేలా చూసుకోవాలి. మన దేశ సుదీర్ఘ చరిత్రలో, అసెంబ్లీలు తమ గౌరవాన్ని కోల్పోయినప్పుడల్లా, మనం భయంకరమైన పరిణామాలను ఎదుర్కోవలసి వచ్చింది' అని కేంద్ర మంత్రి అన్నారు.కేంద్ర అసెంబ్లీ స్పీకర్‌గా విఠల్‌భాయ్ పటేల్ ఎన్నికై వందేళ్లు అయిన సందర్భంగా ఆమహనీయుడిని అమిత్ షా స్మరించుకున్నారు. శతాబ్ది ఉత్సవాల విశిష్టతను అమిత్ షా నొక్కి చెప్పారు. పటేల్ ఆగస్టు 24, 1925న కేంద్ర శాసనసభ అధ్యక్షుడిగా (స్పీకర్) నియమితులయ్యారు. అంతేకాదు, కేంద్ర శాసనసభ స్పీకర్ పదవిని నిర్వహించిన మొదటి భారతీయుడు విఠల్‌భాయ్ పటేల్ అని అమిత్ షా అన్నారు.దేశ శాసనసభ చరిత్ర ప్రారంభమైన రోజు. అది ప్రారంభమైన సభలోనే మనం కూడా ఉన్నాం. ఈ రోజున గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు విఠల్‌భాయ్ పటేల్ కేంద్ర అసెంబ్లీ స్పీకర్‌గా మారడంతో అది ప్రారంభమైంది. నేడు, దేశ శాసనసభలను నడిపే అందరు స్పీకర్లు, డిప్యూటీ స్పీకర్లు, శాసనమండలి చైర్మన్, డిప్యూటీ చైర్మన్ ఇక్కడ ఉన్నారు. కావున, ఒక విధంగా, స్వర్ణ చరిత్రను సృష్టించిన, స్వర్ణ భవిష్యత్తు కోసం పనిచేస్తున్న మొత్తం శాసన వ్యవస్థ ఇవాళ ఈ చారిత్రాత్మక సభలో ఉంది.' అని అమిత్ షా అన్నారు.విఠల్‌భాయ్ పటేల్ కేంద్ర అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నికై 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ రోజు మనమందరం సమావేశమయ్యామని.. ఇది మనందరికీ గర్వకారణమని అమిత్ షా స్పీకర్ల ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. విఠల్‌భాయ్ పటేల్ గురించి మాట్లాడేటప్పుడు, గుజరాత్ ప్రజలు గర్వంగా చెప్పుకుంటారు.. రాష్ట్రం ఇద్దరు సోదరులైన సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను అందించిందని ఘనంగా చెప్పుకుంటారు.దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీతో కలిసి పగలు, రాత్రి పనిచేసిన వల్లభాయ్, ఇంకా భారతదేశ శాసన సంప్రదాయాలకు పునాది వేసి, నేటి ప్రజాస్వామ్యం పనిచేయడానికి వీలు కల్పించిన విఠల్‌భాయ్ పటేల్‌ను గుజరాత్ రాష్ట్రం ఇచ్చిందని అమిత్ షా అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రసంగించే ముందు కేంద్ర మంత్రి షా.. భారతదేశపు మొట్టమొదటి కేంద్ర శాసనసభ స్పీకర్ అయిన విఠల్‌భాయ్ పటేల్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. 1919 భారత ప్రభుత్వ చట్టం ద్వారా స్థాపించబడిన బ్రిటిష్ ఇండియా ద్విసభ శాసనసభలోని దిగువ సభ అయిన సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి స్పీకర్ గా విఠల్ భాయ్ పటేల్ పనిచేశారు.

# భూసేకరణ సెగలు మాజీ ముఖ్యమంత్రి గృహ నిర్బంధం



**రాంచీ:** ప్రభుత్వ ఆసుపత్రి కోసం భూసేకరణకు వ్యతిరేకంగా గిరిజన సంస్థలు నిరసనలకు పిలుపునివ్వడంతో జారా?ండ్ మాజీ ముఖ్య మంత్రి చంపయి సోరెన్ ను ఆదివారంనాడు గృహనిర్బంధం లో ఉంచారు. రాంచీకి వెళు తుండగా మార్గమధ్యంలోనే చంపయి సోరెన్ కుమారుడు బాబూలాల్ సోరెన్, అతని మద్దతుదారులను కూడా నిర్బంధంలోకి తీసుకున్నారు. గిరిజన సంస్థల నిరసనల నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ముందస్తు జాగ్రత్తగా చంపయి సోరెన్‌ను హౌస్ అరెస్టు చేసినట్టు రాంచీ సిటీ డీఎస్‌పీ కేవీ రామన్ తెలిపారు.రాంచీలో భారీ భద్రతగిరిజన సంస్థల నిరసనలను దృష్టిలో ఉంచకుని రాంచీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. వ్యూహాత్మక ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీనికి ముందు చంపయి సోరెన్ మీడియా సమావేశంలో జేఎంఎం ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. గిరిజను భూములను ప్రభుత్వం ఆక్రమించుకుంటోందని ఆరోపించారు. రాంచీ నగ్రీ ఏరియాలో రూ.1000 కోట్లతో రిమ్స్-2 ఆసుపత్రి కోసం బలవంతంగా గిరిజనుల భూములు లాక్కున్నారని, వారికి పరిహారం కానీ, భూములు ఖాళీ చేయమని నోటీసులు ఇవ్వడం కానీ జరగలేదని చెప్పారు. తాము ఆసుపత్రి ప్రాజెక్టుకు వ్యతిరేకం కాదనీ, రాంచీలో నిరుపయోగంగా ఎన్నో ఎక్కరాల భూములున్నాయని, అక్కడ ఆసుపత్రి కట్టవచ్చని అన్నారు.

# రాహుల్‌కి ముద్దు పెట్టిన యువకుడు చితక్కొట్టిన సిబ్బంది



**పాట్నా:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన ఓట్ చోర్ యాత్రలో కీలక ఘటన చోటు చేసుకుంది. బైక్ నడుపుతున్న రాహుల్ గాంధీకి ఒక యవకుడు ఆకస్మాత్తుగా వచ్చి ముద్దు పెట్టాడు. ఈ ఊహించని పరిణామంతో.. రాహుల్ గాంధీతోపాటు ఆయన భద్రత సిబ్బంది ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. భద్రతా సిబ్బంది వెంటనే తేరుకుని.. ఆ ముద్దు పెట్టిన వ్యక్తిని గట్టిగా పక్కకు లాగి.. రెండు కొట్టారు. అయితే యువకుడు ముద్దు పెట్టినా.. రాహుల్ గాంధీ మాత్రం తన బైక్‌ను ఆపకుండా ముందుకు సాగిపోయారు.ఈ ఘటన ఆదివారం పుర్ణియా జిల్లాలో చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఓట్ చోర్ యాత్ర పేరుతో రాహుల్ గాంధీ బిహార్‌లో యాత్ర చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోంది. ఆ క్రమంలో ఈ యాత్రకు విధుల్లో భాగంగా భద్రత కల్పిస్తున్న పోలీసులతోపాటు ప్రజలు సైతం తీవ్రంగా గాయపడుతున్నారు.ఆగస్టు 16వ తేదీన ప్రారంభమైన ఈ యాత్ర.. సెప్టెంబర్ 1వ తేదీన పాట్నాలో ముగియనుంది. బిహార్ అసెంబ్లీకి మరికొద్ది నెలల్లో ఎన్నికలు జరగనున్నాయి. అలాంటి వేళ.. ఆ రాష్ట్రంలో లక్షలాది ఓట్లు గల్లంతు కావడమే కాకుండా.. భారీగా నకిలీ ఓట్లు.. ఓటర్ల జాబితాలో వచ్చి చేరాయంటూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ.. ఎన్నికల సంఘంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం సైతం స్పందించింది. మీరు చేసిన ఆరోపణలపై అఫిడవిట్ ఇవ్వాలని.. లేకుంటే క్షమాపణలు చెప్పాలంటూ రాహుల్ గాంధీకి ఎన్నికల సంఘం సూచించింది.

# బిహార్ ఓటర్ల జాబితాలో ఇద్దరు పాకిస్థానీలు



**పాట్నా:** బిహార్ ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ విపక్షాలు తీవ్ర విమర్శల నేపథ్యంలో ఓటర్ల జాబితాలో ఇద్దరు పాకిస్థానీ మహిళలకు ఓటరు కార్డులు జారీ అయినట్టు తాజాగా వెలుగుచూసింది. ఇమ్రానా ఖానమ్ అలియాస్ ఇమ్రానా ఖాటూన్, ఫిర్దోషియా ఖానమ్ అనే ఇద్దరు మహిళలకు ఇటీవల ఓటర్ కార్డులు జారీ అయ్యాయి. దీనిపై కేంద్ర హోం చర్యలకు దిగింది. వారి పేర్లను వెంటనే తొలగించాలని యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై జిల్లా మెజిస్ట్రేట్ వెంటనే తక్షణ ఆదేశాలు ఇవ్వడంతో ఓటర్ల జాబితా నుంచి ఇద్దరు పాకిస్థానీ మహిళల పేర్లు తొలగించే ప్రక్రియ ప్రారంభమైంది.'నిర్దిష్ట సమాచారం మేరకు ఓటర్ల జాబితాలో ఇద్దరు పాక్ మహిళల పేర్లు కనిపించాయి. వెరిఫికేషన్ తర్వాత ఫామ్-7ను పూర్తి చేసి వారి పేర్లు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. హోం మంత్రిత్వ శాఖ నుంచి మాకు ఈ మేరకు ఆదేశాలు వచ్చాయి' అని భాగల్పూర్ డీఎం డాక్టర్ నావల్ కిషోర్ చౌదరి తెలిపారు. అయితే ఈ కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు ఆయన వెల్లడించలేదు.హోం మంత్రిత్వ శాఖ విచారణ ప్రకారం, ఇమ్రానా ఖానమ్ అలియాస్ ఇమ్రానా ఖాటూన్, ఫిర్దోషియా ఖానమ్‌లకు ఓటర్ కార్డులు జారీ అయ్యాయి. ఫిర్దోషియా 1956లో మూడు నెలల వీసాపై, ఇమ్రాన్ మూడేళ్ల వీసాపై భారత్‌కు వచ్చారు. భాగల్పూరు జిల్లాలోని భికన్‌పూర్‌లో స్థిరపడ్డారు. ప్రస్తుతం ఈ ఇద్దరు మహిళలు వయోవృద్ధులు కావడంతో సరైన సమాచారం కూడా ఇవ్వలేకుండా ఉన్నారని తెలుస్తోంది. ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించాలని హోంశాఖ ఆదేశాలతో ప్రారంభించి, నోటీసులు పంపినట్టు అధికారులు తెలిపారు.

# మాతో ఎవరూ సరితూగరు

**– అమిత్ షాకు మంత్రి కేఎన్ నెహ్రూ చురక**




**చెన్నై:** డీఎంకేతో సరితూగగల పార్టీ ఏదీ లేదని రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ మంత్రి కేఎన్ నెహ్రూ కేంద్ర మంత్రి అమిత్ షాను ఉద్దేశించి పేర్కొన్నారు. తిరునల్వేలిలో శుక్రవారం సాయంత్రం జరిగిన బీజేపీ బూత్ కమిటీల సమావేశంలో అవినీతిని ప్రోత్సహిస్తున్న డీఎంకే ప్రభుత్వాన్ని వేళ్లతో సహా పీకి పారేద్దామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యాని ంచారు.ఈ నేపథ్యంలో, తిరునల్వేలిలో జరిగిన కార్యక్రమంలో స్పీకర్ అప్పావుతో కలసి పాల్గొన్న మంత్రి కేఎన్ నెహ్రూ మాటా డుతూ... వేళ్లతో సహా పీకి పారేసేందుకు డీఎంకే చెట్టు కాదని, కోట్లాది మంది ప్రజల మద్దతుతో నాలుగేళ్లకు పైగా సుపరిపాలన అందిస్తుందన్నారు. 15 ఏళ్లుగా తమకు గిట్టని పార్టీల ప్రభుత్వాలను వేళ్లతో పీకేయడమే బీజేపీ పని అని, డీఎంకే గురించి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను పట్టించుకో బోమన్నారు. అన్నాడీఎంకే-బీజేపీ కూటమిలో ఇంకా స్పష్టత రాలేదని, ఇప్పటికి మూడు సార్లు రాష్ట్రానికి వచ్చిన అమిత్ షా ప్రతి సభలో, సంకీర్ణ ప్రభుత్వమేనని చెబుతున్నారే కానీ, అది ఏ పార్టీ నేతృత్వంలో ఉందో చెప్పకుండా దాటవేస్తున్నారని వ్యాఖ్యాని ంచారు. ఎంజీఆర్‌లాగే సీఎం స్టాలిన్‌కు కూడా మహిళల ఆదరణ పెరుగుతోందని, అందువల్ల వచ్చే ఏడాది జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే మెజార్టీ స్థానాల్లో విజయం సాధించి అధికారం కాపాడుకుంటుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# బీజేపీ-రాహుల్‌గాంధీ నాటకాన్ని నమ్మొద్దు బీహార్ ఓటర్లకు ప్రశాంత్ కిషోర్ హెచ్చరిక



**బీహార్:** ఓటర్ల ను ప్రతిపక్ష కాంగ్రెస్ అధికార బీజేపీ పార్టీలు తప్పుదోవ పట్టిస్తున్నాయని ఎన్నికల వ్యూహకర్త, జన్ సూరజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ విమర్శించారు. ఆ రెండు పార్టీలు ప్రజలు ఎదుర్కొంటున్న నిజమైన సమస్యలను వదిలేసి 'ఓట్ చోరీ పైనే పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయని మండిపడ్డారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆర్జేడీ సూచనల ప్రకారమే నడుచుకుంటున్నారని, బీహారీల సమస్యలపై మాత్రం ఆయన దృష్టి పెట్టడంలేదని ప్రశాంత్ కిషోర్ ఆరోపించారు. ఎన్నికల వేళ రాహుల్ గాంధీని ప్రధాని నరేంద్ర మోదీ, ప్రధాని నరేంద్ర మోదీని రాహుల్ గాంధీ పరస్పరం విమర్శించుకుంటున్నారని ప్రశాంత్ కిషోర్ చెప్పారు. అదంతా ఆ రెండు పార్టీలు ఆడుతున్న నాటకమని, ఆ నాటకం ఉచ్చులో మీరు పడొద్దని ప్రజలకు పిలుపునిచ్చారు.పేదరికం, నిరుద్యోగం, వలసలు, సరైన విద్యా సౌకర్యాలు లేకపోవడం లాంటివి బీహార్‌లో అసలైన సమస్యలని, ప్రధాన పార్టీలు ఈ సమస్యలను గాలికి వదిలేశాయని ప్రశాంత్ కిశోర్ విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే పార్టీలకు ప్రత్యామ్నాయంగా తాను 'జన్ సూరజ్ పార్టీ' ని స్థాపించానని చెప్పారు.

# కేంద్రమా ఇది న్యాయమా



**చెన్నై:** కేంద్ర రాష్ట్రాల మధ్య సన్నిహిత సంబంధాలను పెంపొందించేదిశగా ఎన్నో కమిటీలు ఏర్పాటైనా కేంద్రం రాష్ట్రాల హక్కులను హరించివేయడమే పనిగా పెట్టుకుందని, జీఎస్టీ ద్వారా ఎక్కువగా ఆదాయం ఇచ్చే రాష్ట్రాలకు సరిపడా నిధులను విడుదల చేయకుండా ముప్పుతిప్పలు పెట్టడం భావ్యమేనా అని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మండిపడ్డారు. కొత్త చట్టాలు తీసుకొచ్చి, రాష్ట్రాల హక్కులన్నింటినీ గుప్పిట్లో పెట్టుకుని ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉండే రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తోందని ఆరోపించారు.చేపాక్‌లోని కలైవానర్ అరంగంలో కేంద్ర, రాష్ట్రాల సంబంధాలపై శనివారం జరిగిన జాతీయ సదస్సులో పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం ప్రత్యేక వెబ్‌సైట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరించకూడదనే స్ఫూర్తితో 50 యేళ్ళలో సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా జరిగిన సంఘటనలను అధ్యయనం చేసి, అవసరమైన రాజ్యాంగ సవరణలు చేయడానికి కేంద్ర రాష్ట్రాల మధ్య సన్నిహిత సంబంధాలను పెంపొందించే దిశగా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. 1983లో కర్ణాటకలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం తర్వాత అప్పటి కేంద్రం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సర్కారియా నేతృత్వంలో ఓ కమిటీని ఏర్పాటు చేసిందని, ఆ కమిషన్ రాష్ట్రాలకు మరిన్ని అధికారులు కల్పించేలా తగని సిఫారసులు చేయలేదని తాను భావిస్తున్నట్లు చెప్పారు. ఆ తర్వాత ఏర్పాటైన జస్టిస్ పుంఛీ కమిషన్ కూడా నిష్పక్షపాతంగా వ్యవహరించే వారినే గవర్నర్లుగా నియమించాలని సిఫారసు చేసిందని, ఇలా వరుసగా కమిటీలు చేసిన ప్రతిపాదనలు అమలుకు నోచుకోకపోగా కేంద్రం కొత్త చట్టాలు తీసుకువచ్చి రాష్ట్రాల హక్కులను హరించి వేస్తోందని స్టాలిన్ ఆరోపించారు. ద్రవిడ ఉద్యమనేతలు పిట్టి త్యాగరాయర్, డాక్టర్ నటేశన్, డాక్టర్ టీఎం నాయర్ ఉద్యమాల ద్వారా రాష్ట్రంలో సామాజిక న్యాయాన్ని ఏర్పాటు చేశారని, వందేళ్లుగా రాష్ట్రంలో రిజర్వేషన్ల విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ద్రావిడ సిద్ధాంతాల రూపకర్తలైన పెరియార్, అన్నాదురై, కరుణానిధి కూడా సమానత్వం, మహిళా హక్కుల సాధనకోసమే పోరాడారని చెప్పారు.సర్వహక్కులను హస్తగతం చేసుకున్న కేంద్రం రక్తపీడనంతో ఉండగా, రాష్ట్రాలు రక్తహీనతతో బాధప డుతున్నాయని అభివర్ణించడం సమంజసంగా ఉంటుందన్నారు. గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో సుపరిపాలనను అందిస్తున్నామని, ఆర్థికపరంగా పురోభివృద్ధి చెందుతున్న ఈ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలపై ఇతర రాష్ట్రాలు దృష్టిసారిస్తున్నాయని, రాష్ట్రాలు స్వయం ప్రతిపత్తి కలిగి ఉండాలన్నదే తమ ఆశయమన్నారు. నాలుగేళ్లుగా కేంద్రం ఎన్నిరకాలుగా ఇబ్బందులు పెట్టినా రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ద్రావిడ తరహా సుపరిపాలన అందిస్తున్నామన్నారు.

# ఓటమికి తప్పుడు సాకులు చెప్పొద్దు రాజ్‌ఠాక్రేకు సీఎం క్లాస్



**ముంబై:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను మహారాష్ట్ర నవనిర్మాణ సేన చీఫ్ రాజ్ ఠాక్రే సమర్థించడంపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తప్పుపట్టారు. ఎన్నికల వైఫల్యంపై నిజమైన కారణాలను అన్వేషించకుండా తన మద్దతుదారులను ఠాక్రే తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు.'వాళ్లు తమను తాము స్వాంతన పరుచుకునేందుకు, ఎన్నికల్లో నెగ్గిఉండేవాళ్లమంటూ కార్యకర్తలకు చెప్పే ప్రయత్నాలు చేస్తున్నారు. ఓటమికి కుట్ర జరిగిందంటూ చెప్పుకోవడం ద్వారా కార్యకర్తలు చెదిరిపోకుండా చూడాలనుకు ంటున్నారు' అని ఫడ్నవిస్ అన్నారు. అబద్ధాలు చెప్పడం, ప్రజలను అవమానించడం మాననంత కాలం వాళ్లు ఎన్నికల్లో గెలవలేరని పేర్కొన్నారు.రాజ్‌ఠాక్రే ఏమన్నారు?రాహుల్ గాంధీ వివాదాస్పద 'ఓట్ చోరీ' ఆరోపణలను పుణేలో శనివారంనాడు జరిగిన పార్టీ సమావేశంలో రాజ్‌ఠాక్రే సమర్థించారు. ఎన్నికల్లో అవకతవకలు కొత్త అంశమేమీ కాదని, 2016-17లో కూడా ఇలాంటి ఆందోళనలే వ్యక్తమయ్యాయని అన్నారు. 2014 నుంచి ఎన్నికల అవకతవకలు, అక్రమాలతోనే ప్రభుత్వాలు ఏర్పడ్డాయని ఆరోపించారు.ఆ రెండూ చేయని రాహుల్బీజేపీ ఎన్నికల్లో గెలవడానికి ఎన్నికల కమిషన్ సహకరిస్తోందని రాహుల్ గాంధీ ఇటీవల జరిపిన మీడియా సమావేశంలో విమర్శించారు. కర్ణాటకలోని మహదేవపుర నియోజకవర్గంలో అవకతలు జరగడాన్ని ప్రస్తావిస్తూ, ఓటర్ల జాబితాలో లక్షలకు పైగా నకిలీ ఓట్లు చేర్చారని అన్నారు. అయితే ఈ ఆరోపణలను ఎన్నికల కమిషన్ తోసిపుచ్చింది. తన ఆరోపణలపై రాహుల్ అఫిడవిట్ సమర్పించాలని, అలా కానీ పక్షంలో బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. అయితే రాహుల్ ఇంతవరకూ ఆ రెండూ చేయలేదు. ఓట్ చోరీ కొనసాగిస్తూ బిహార్‌లో 'ఓటర్ అధికార్ యాత్ర'ను నిర్వహిస్తున్నారు.

# టారిఫ్‌లతో అమెరికాకు ఎంత ప్రయోజనం కలుగుతుందంటే



**అమెరికా:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల విధింపుతో ప్రపంచ వాణిజ్యం అస్తవ్యస్తంగా మారిపోయింది. తమపై కూడా ధరాభారం పెరుగుతుందన్న భయం అమెరికా ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో టారిఫ్‌ల ద్వారా అమెరికాకు కలిగే ప్రయోజనం గురించి అక్కడి చట్టసభల ఆధ్వర్యంలో ఓ అధ్యయనం జరిగింది. దీనికి సంబంధించిన విషయాలను శుక్రవారం విడుదల చేశారు.అమెరికా కాంగ్రెస్ బడ్జెట్ ఆఫీస్ అంచనా ప్రకారం, ట్రంప్ సుంకాలు ఇలాగే కొనసాగితే వచ్చే పదేళ్లల్లో విత్తలోటు సుమారు 3.3 ట్రిలియన్ డాలర్ల మేర తగ్గే అవకాశం ఉంది. అంతేకాకుండా, ప్రభుత్వం చెల్లించాల్సిన వడ్డీల్లో కూడా 0.7 ట్రిలియన్ డాలర్ల మేర కోత పడుతుంది. అయితే, సుంకాలు ఇదే స్థాయిలో కొనసాగే అవకాశాలు కూడా తక్కువని బడ్జెట్ ఆఫీసు అధికారులు అభిప్రాయపడుతున్నారు. వివిధ దేశాలతో అమెరికా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటుండటంతో సుంకాలు తగ్గుతాయని చెబుతున్నారు.అమెరికా ట్రెజరీ లెక్కల ప్రకారం, ప్రస్తుతం ప్రభుత్వంపై మొత్తం అప్పుల భారం 37.18 ట్రిలియన్ డాలర్లు. ఏటా ఈ అప్పుల బెడద పెరుగుతూనే ఉంది. మరోవైపు, ఆదాయానికి మించి ఖర్చులు పెట్టడం మినహా అమెరికా ప్రభుత్వం ముందు మరో ప్రత్యామ్నాయం లేదు.ఈ నేపథ్యంలో అధిక ఖర్చులకు చట్టసభలు ప్రభుత్వానికి అనుమతిస్తూనే ఉన్నాయి. ఫలితంగా అప్పుల భారం అంతకంతకూ పెరుగు తోంది. ఈసారి ఖర్చులకు సంబంధించిన డెడ్‌లైన్ సెప్టెంబర్‌లో ఉంది. అప్పటికి అమెరికా కాంగ్రెస్ అదనపు ఖర్చులకు అనుమ తించని పక్షంలో ప్రభుత్వ మొత్తం షట్ డౌట్ అయ్యే ప్రమాదం ది.ప్రస్తుతం అమెరికా ఇతర దేశాలపై విధిస్తున్న సగటు సుంకం 16.7 శాతంగా ఉంది. జులైలో ఇది 15.1 శాతంగా ఉండేది. ఇప్పటివరకూ సుంకాల రూపంలో అమెరికా ఖజానాకు 26 బిలియన్ డాలర్లు చేరాయని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ అంచనా వేసింది. గతేడాదితో పోలిస్తే ఇది అనేక రెట్లు ఎక్కువని తేల్చింది.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..